క్లుప్తంగా

నేడు మున్సిపల్ సమావేశం

నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపాలిటీ సాధారణ సమావేశం సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి పాలకవర్గ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నల్లగొండ టూటౌన్ : అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఆర్‌కేఎస్ ఫౌండేషన్ తరఫున రూ. 50 వేల విరాళం ఇస్తామని ఆర్ఎకేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని 17వ వార్డు గాయత్రి నగర్‌కి వెళ్లిన ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా పానగల్‌కు చెందిన అనుముల అంజమ్మ కుటుంబ సభ్యులకు రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, శ్రీనాథ్, శేఖర్‌రెడ్డి, టి. కృష్ణ, వెంకటేశ్వర్లు, ఉపేందర్, మురళీధర్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ మండల అధ్యక్షుడిగా వెంకన్న



నియామక పత్రం అందజేస్తున్న రామలింగం

కట్టంగూర్ : మండలంలోని పామనగుండ్ల గ్రామానికి చెందిన బండారు వెంకన్నను జనసేన పార్టీ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకుపల్లి రామలింగం ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ జనసేన పార్టీని మండలంలో బలోపేతం చేసేందుకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఎన్‌సీసీ విద్యార్థుల ఎంపిక

శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామంలో గల ప్రభుత్వ మోడల్‌స్కూల్‌లో ఎన్‌సీసీలో చేరేందుకు సోమవారం విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి, అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి శీలం భద్రయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులను నల్లగొండకు చెందిన 31 ఎన్‌సీసీ బెటాలియన్‌కు చెందిన ఆర్మీ అధికారులు ఎంపిక చేస్తారని తెలిపారు. రెండు సంవత్సరాల ఎన్‌సీసీ శిక్షణకు ఎంపికయ్యే విద్యార్థులు 12 నుంచి 14 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. దేహదారుఢ్య, రాత పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా అర్హత కలిగినవారిని ఎంపిక చేస్తారని వివరించారు. హాజరయ్యే విద్యార్థులు రెండుసెట్ల ఆధార్ కార్డు, ఎస్‌బీఐ సేవింగ్ ఖాతా బుక్ జిరాక్స్‌లను వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

వార్డు సమస్యలపై నేడు ధర్నా

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలోని 35వ వార్డులో నెలకొన్న సమస్యలపై సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఆ వార్డు కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మి వెంటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్‌నగర్‌లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ధర్నాకు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో రావాలని కోరారు.

ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి

నాంపల్లి : మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులు తక్కువగా ఉన్నచోట ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నారని, వారిని సర్దుబాటు చేయాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ఎన్.రఘువర్ధన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాలాజీ, నక్క యుగేందర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ కలెక్టర్, డీఈఓ ఆదేశాలు ఉన్నా కూడా అదే పాఠశాలల్లో తిష్ట వేశారని పేర్కొన్నారు.

కురుస్తున్న ఎంపీడీఓ కార్యాలయం

నార్కట్‌పల్లి : ఇటీవల కురిసిన వర్షాలకు మండల పరిషత్ కార్యాలయంలో పై అంతస్తులో కొనసాగుతున్న ఎంపీఓ గది కురుస్తోంది. దీంతో ఎంపీఓ సత్యనారాయణ తన సీటు పక్కకు జరిపి విధులు నిర్వహిస్తున్నారు. గది కురుస్తుండడంతో కార్యాలయంలోని ఫైళ్లు తడిసే అవకాశం ఉంది.



వర్షానికి కురుస్తున్న ఎంపీఓ గది

అధ్వాన రోడ్డుతో అవస్థలు

- బురదమయంగా గుడివాడ రోడ్డు
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు, వాహనదారులు

కేతేపల్లి : మండల కేంద్రం నుంచి కాసనగోడు వెళ్లే దారిలో మూసీ కుడి ప్రధాన కాల్వ నుంచి గుడివాడ గ్రామం వరకు ఉన్న రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. గుడివాడ నుంచి వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు, కొత్తపేట, కేతేపల్లి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఈదారి గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. దీంతోపాటు ఈ మార్గంలోనే రైతు వేదిక, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములు ఉన్నాయి. దాదాపు



బురదమయంగా మారిన గుడివాడ-కొత్తపేట రోడ్డు

రెండు కిలోమీటర్ల మేర ఉన్న ఈ మట్టిరోడ్డు వర్షాకాలంలో బురదమయంగా మారి గుంతల్లో వర్షపు నీరు నిలుస్తోంది. ఈదారి గుండా ఆటోలు, ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జారిపడుతున్న వాహనదారులు

బురద రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో వాహనాలు జారుతుండడంతో కిందపడి గాయాలపాలతున్నామని వాహనదారులు వాపోతున్నారు. ఈ దారి సక్రమంగా లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం నిత్యం గుడివాడ నుంచి మండల కేంద్రానికి వచ్చేవారు అదనంగా ఐదు కిలోమీటర్లు ప్రయాణించి కొర్లపహాడ్ మీదుగా రాకపోకలు కొనసాగిస్తున్నారు. దీంతో ప్రయాణ దూరం పెరగడంతో సమయం వృథా అవుతోంది. ఈరోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని ఎన్నో ఏళ్లుగా అధికారులకు విన్నవించినా ఇంతవరకు ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మదనపడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి త్వరగా బీటీ రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



“గుడివాడ నుంచి మూసీ కాల్వ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. వర్షం వచ్చినప్పుడు ఈదారిపై ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉంది. బైక్‌లు జారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయి.

-ఎస్‌కే.లతీఫ్, మాజీ సర్పంచ్, గుడివాడ

బీటీ రోడ్డు నిర్మించాలి



“రోడ్డంతా గుంతలు ఏర్పడి నడవడానికి ఇబ్బందిగా మారింది. వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి రోడ్డంతా బురదమయంగా మారింది. రాత్రివేళ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి బీటీ రోడ్డు నిర్మించాలి.

-ఏపూరి జగన్నాథం, గుడివాడ

ప్రతిపాదనలు పంపించాం

“మట్టి రోడ్లను బీటీగా మార్చేందుకు గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి ఇంకా నిధులు మంజూరు కాలేదు. నిధులు మంజూరైన వెంటనే లింక్‌రోడ్లపై బీటీ రోడ్ల నిర్మాణం చేపడతాం.

-సంపత్, పీఆర్ ఏఈ

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చిట్యాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని బీఆర్ఎస్ నాయకులను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. వట్టిమర్తి గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు నలభై మంది ఆదివారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో మునుగోటి సత్తయ్య, నూనె లింగయ్య, ఇటుకల రమేష్‌చారి, బెల్లపు అశోక్, బెల్లపు కిరణ్, మోసిన్, స్వామి, మురళిలతో పాటు మరికొందరున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నర్రా



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు మేడి రాజు, మండల అధికార ప్రతినిధి నర్రా భిక్షం రెడ్డి, సీనియర్ నాయకులు మేడి కృష్ణయ్య, నర్రా వెంకట్‌రెడ్డి, దూదిగామ సతీష్, జాల ప్రకాష్, నందిపాటి హరీశ్ పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీ రద్దు చేసేవరకు ఉద్యమం ఆగదు



నిరసన తెలుపుతున్న నాయకులు

చండూరు : గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ (కాంతి లాబరేటరీ) రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదని ఫార్మా కంపెనీ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ కన్వీనర్ కర్నాటి మల్లేశం అన్నారు. ఆదివారం గట్టుప్పల్ మండలం కమ్మగూడెం గ్రామంలో అఖిల పక్ష నాయకులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా వ్యతిరేక ఉద్యమంలో గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, ఎంపీటీసీ గొరిగె సత్తయ్య, ప్రసాద్, అఖిల పక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తలనొప్పిగా మారిన బీసీ బంధు ఎంపిక !

మునుగోడు : కుల వృత్తులు చేసుకునేవారి సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న బీసీ బంధు పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక స్థానిక ఎమ్మెల్యేకు, అధికారులకు తలనొప్పిగా మారింది. మండలవ్యాప్తంగా ఉన్న 26 గ్రామాల్లో మొత్తం 1343 మంది బీసీ కులాలకు చెందిన వ్యక్తులు బీసీ బంధు పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. అందులో మొదటి విడతగా 50 మందిని ఎంపిక చేసి జూలై 30వ తేదీ లోపు ఆర్థిక సహాయం అందజేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ ఈ నెలలో లబ్ధిదారులను నేటికీ ఎంపిక చేయలేదు. కేవలం 50 మందికి మాత్రమే ఆర్థిక సహాయం అందజేస్తే మిగిలిన దరఖాస్తుదారులు తమను ఎందుకు ఎంపిక చేయలేదనే ప్రశ్నలు వెల్లువెత్తుతాయని లబ్ధిదారుల ఎంపిక నిలిపివేశారని సమాచారం. మరుసటి నెల కోటా 50 మందిని కలిపి 100 మందిని ఒకేసారి ఎంపిక చేసి ఆగస్టు మాసంలో ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం.

ఆర్థిక సహాయం పొందేందుకు నియమ నిబంధనలు ఇవీ..

- దరఖాస్తుదారుడు తమ సొంత గ్రామంలో ఉండి కులవృత్తిని కొనసాగించాలి.
- తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉండాలి.
- ఈ ఏడాది రూ.1.50 లక్ష లోపు ఆదాయం మాత్రమే ఉండాలి.

అలా అన్ని అర్హతలు కలిగిన వారిని మాత్రమే బీసీ బంధుకు అధికారులు ఎంపికచేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

గౌడ, యాదవ కులస్తులు అనర్హులు..

బీసీ బంధు పథకంలో లబ్ధి పొందే వారి జాబితాలో గౌడ, యాదవ కులస్తులను ప్రభుత్వం అనర్హులుగా పేర్కొంది. యాదవ కులస్తులకు ప్రభుత్వం ఇప్పటికే గొర్రెల పంపిణీ పథకం అమలు చేస్తున్న కారణంగా వారికి బీసీ బంధు ఇచ్చేది లేదని అధికారులు తేల్చి చెబుతున్నారు. ఇక గౌడ కులస్తులకు ఇప్పటి వరకు ఏ పథకం ప్రత్యేకంగా కేటాయించకపోయినా బీసీ బంధుకు అనర్హులుగా గుర్తించినట్లు తెలుస్తుంది. బీసీ బంధు పథకం ద్వారా అందించే రూ. లక్ష సహాయం కుల వృత్తి అభివృద్ధికి వినియోగించాలి. గౌడ కులస్తుల కుల వృత్తికి అంత మొత్తంలో నగదు అవసరం ఉండదనే కారణంగా వారిని బీసీ బంధుకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలుస్తోంది.

గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న సంజయ్‌దాస్‌గౌడ్

చిట్యాల : గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని చిట్యాల మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కునూరు సంజయ్‌దాస్‌గౌడ్ అన్నారు. చిట్యాల పట్టణంలో ఆదివారం జరిగిన గౌడ సంఘం పట్టణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు రూ.50 వేల విరాళాన్ని ఇవ్వడంతోపాటు శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయం ఎదుట రేకుల షెడ్డు నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. మాజీ ఎంపీ ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటుకు మారగోని ఆంజనేయులు బ్రదర్స్, మారగోని శ్రవణ్ రూ.50 వేలు, కంఠ మహేశ్వర ఆలయ ప్రహరీ నిర్మాణానికి రూ.25 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సమావేశంలో చిట్యాల పట్టణ గౌడ సంఘం కార్యవర్గాన్ని రద్దు చేసి అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. అడహక్ కమిటీ సభ్యులుగా మారగోని ఆంజనేయులు, రేగులగడ్డ నర్సింహగౌడ్, పెద్దగోని మల్లయ్యగౌడ్, మేకల శివగౌడ్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, పల్లె శ్రీధర్ గౌడ్, కునూరు అజయ్‌గౌడ్, కునూరు భిక్షంగౌడ్, మేకల అంజన్‌గౌడ్, పబ్బతి సత్యనారాయణగౌడ్, మేకల సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

దాడికి బాధ్యులను కఠినంగా శిక్షించాలి

నకిరేకల్ : మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన దాడికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా కో ఆప్షన్ సభ్యుడు టి. జాన్ శాస్త్రి డిమాండ్ చేశారు. నకిరేకల్‌లో యునైటెడ్ నకిరేకల్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రైస్తవులు ఆదివారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జాన్ శాస్త్రి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరిగిన ఘటన యావత్ దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, పాస్టర్ ఫెలోషిప్ నలగొండ అధ్యక్షుడు ఐజిక్ రామ్, గౌరవ అధ్యక్షుడు బి ప్రేమ్‌దాస్, అధ్యక్షుడు వి.హానోక్, ప్రధాన కార్యదర్శి రవితేజ, ప్రభుదాస్, జాషువా, సైమన్, ఉదయ్, ముత్తయి, సత్యం, నాగిరెడ్డి, వెంకటరత్నం, వేణు, ఏలియా, రమేష్, జాన్‌పాల్, యేసురత్నం తదితరులు ఉన్నారు.



నకిరేకల్ : నిరసన తెలుపుతున్న క్రైస్తవులు

గ్రూప్-2 పరీక్ష తేదీ మార్చాలి



ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గ్రూప్-2 అభ్యర్థులు

నల్లగొండ : గ్రూప్-2 పరీక్ష తేదీ మార్చాలని కోరుతూ ఆదివారం ఎమ్మెలే కంచర్ల భూపాల్‌రెడ్డికి ఆయన నివాసంలో గ్రూప్-2 అభ్యర్థులు వినతిపత్రం అందజేశారు. గ్రూప్-2 పరీక్ష, జేఎల్ పరీక్షల మధ్య తగినంత వ్యవధి లేనందున జేఎల్ పరీక్ష తర్వాత గ్రూప్ 2 పరీక్ష నిర్వహించాలని కోరారు. ఆగస్టు నెలలో ఇతర పోటీ పరీక్షలు ఉన్నందున అన్ని పరీక్షలు రాసుకునేందుకు అభ్యర్థులకు తగినంత సమయాన్ని కల్పిస్తూ గ్రూప్-2 పరీక్ష తేదీని రీ షెడ్యూల్ చేయాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన గడ్డం శివకుమార్ ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులకు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా బీఆర్ఎస్ నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి పంపిన రూ. 15 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. అయితగాని స్వామిగౌడ్, నాగాలంచ వెంకటేశ్వర్‌రావు, కంచరకుంట్ల గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

మునుగోడు : ఉప ఎన్నిక సందర్భంగా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మునుగోడు టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గానికి సాగు నీటితో పాటు ప్రతి గ్రామానికి పక్కా రోడ్డు వేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటికీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. టీడీపీ భువనగిరి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొసుకొండ వెంకటేష్, సింగం గిరిధర్, పోడపంగి సైదులు, మొగుదాల లక్ష్మీనారాయణ, ఇటుకలపాటి ఆరోగ్యం, పందుల నర్సింహ, నీరుడు సైదులు పాల్గొన్నారు.

ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

నాంపల్లి : ఒక సంఘానికి మద్దతుగా వ్యవహరిస్తున్న ఎంఈఓ గురువారావుపై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ, మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ, కార్యదర్శి అనిల్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని గట్లమల్లేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని ఇదే మండలంలోని ఇతర పాఠశాలకు పంపించాలి కానీ మిర్యాలగూడ, వేములపల్లి మండల ప్రాథమిక పాఠశాలకు ఎలా పంపిస్తారని ప్రశ్నించారు. సంఘాల బాధ్యులుగా వ్యవహరిస్తూ ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్ఎంలను బెదిరిస్తున్నారని ఆరోపించారు.

పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన

కేతేపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ కార్మికులు దున్నపోతుకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. యూనియన్ మండల అధ్యక్షుడు ఏడాకుల కోటయ్య జి.ఆశీర్వాదం, మాందాసు సైదులు, వెంకటాచారి, పి.భద్రయ్య, సైదులు, తిరుమలేష్, వీరయ్య, వెంకటాచారి, కృష్ణయ్య, దేవయ్య, బాలశౌరి, జ్యోతి, నాగమణి, శోభ, రమణ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

అరగుండు గీసుకుని కార్మికుడి నిరసన

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరుకుంది. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఓ కార్మికుడు అరగుండు గీసుకుని నిరసన తెలిపాడు. జీపీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కత్తుల రామలింగయ్య, ప్రధాన కార్యదర్శి పొన్న అంజయ్య, భాగ్యరేఖ, కాపుగంటి శ్రీను, చిలుముల వెంకన్న, కానుగు వెంకన్న, దోరెపల్లి భిక్షమమ్మ, చిలుముల రవి, ఏకుల యాదమ్మ, సబిత, సలోని, మచ్చ ఎల్లమ్మ, కత్తుల శ్రీను ఉన్నారు.

ఉరితాళ్లు మెడకు వేసుకుని..

మునుగోడు : సమ్మెలో భాగంగా ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికులు మునుగోడులో ఉరితాళ్లు మెడకు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. రెడ్డిమల్ల యాదగిరి, పందుల నర్సింహ, లక్ష్మయ్య, ఎల్లమ్మ, అరుణ, అచ్చమ్మ, అండాలు, యాదయ్య, పెంటయ్య, వెంకులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలెపల్లి రాములు, యాచారం రమేష్, వంపు ముత్తమ్మ, అమ్రాబాద్ సునీత, పద్మ, పోచమ్మ, నర్సింహ, శ్రీను, యాదమ్మ, రాములమ్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లి : దున్నపోతుకు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్మికులు



కట్టంగూర్‌లో అరగుండు గీసుకుని నిరసన తెలుపుతున్న కార్మికుడు



మునుగోడు : ఉరితాళ్లు మెడకు వేసుకుని నిరసన వ్యక్తం చేస్తున్న జీపీ కార్మికులు



మర్రిగూడ : నినాదాలు చేస్తున్న పంచాయతీ కార్మికులు

నాంపల్లి : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్ము భిక్షం, పానగంటి వెంకటయ్య, నాంపల్లి పట్టణ అధ్యక్షుడు నాంపల్లి సంజీవ, సర్పంచ్ దామెర యాదగిరి, అరుణ, శ్రీను, ప్రవీణ్, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నకిరేకల్ : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పీఎంజేఎఫ్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా నకిరేకల్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ సెంటీనియల్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామపంచాయతీ కార్మికులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వంటెపాక సోమేష్, చంద్రశేఖర్ శెట్టి, కందాళ వెంకట్‌రెడ్డి, బూత్కూరి వెంకట్‌రెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

కట్టంగూర్ : బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో హైవేపై బీసీ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించడంతోపాటు కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. బీసీ కుల గణన చేయాలని, బడ్జెట్‌లో బీసీలకు రూ.5లక్షల కోట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మనగోటి శివకుమార్, కారింగు నరేష్, కొంపెల్లి రామన్న, ఎర్కల లక్ష్మినారాయణ, రెడ్డిపల్లి వీరస్వామి, పోగుల రాజు, నవీన్, శంకర్, ఎల్లయ్య, సైదులు ఉన్నారు.



రాస్తారోకో చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నార్కట్‌పల్లి : మండలంలోని తొండల్ వాయి హైస్కూల్‌లో 2005–06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాడు తమకు విద్య బోధించిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, రవీందర్, అలివేలు, సుధాకర్, రషీద్, బలరాం, లక్ష్మారెడ్డి, రామకృష్ణ, శ్రీధర్, అపర్ణ, యేగేంద్రనాథ్, పూర్వ విద్యార్థులు రమేష్, మురళి, శేఖర్, సైదులు, సరిత, అంజలి, ప్రమీల తదితరులు ఉన్నారు.



కనగల్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కనగల్ : మండల పరిధిలోని చిన్నమాదారం ఉన్నత పాఠశాలలో 2005–06 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ పూర్తిచేసిన విద్యార్థులు ఆదివారం దర్వేశిపురంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గాజుల సైదులు, సీహెచ్ శంకర్, శ్రీశైలం, రఘు, సాగర్‌రెడ్డి, నాగులవంచ రవి, రజిత, శిల్ప, దీప్తి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

నల్లగొండ టూటౌన్ : హరితహారం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని 27వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వార్డు పరిధిలోని కాలనీల్లో వివిధ రకాల పండ్ల మొక్కలను స్థానికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల మొక్కలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉచితంగా ఇస్తున్నామని, ఇంటి ఆవరణతోపాటు పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు స్పెషల్ ఆఫీసర్ సురిగి శంకర్, ఆర్పీ దుగ్యాల అరుణ, జవాన్ పరుశరాము, పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ శ్రీనివాస్

నేడు అవగాహన సదస్సు

మునుగోడు : హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందించనున్న పండ్ల మొక్కలపై సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మునుగోడు రైతు వేదికలో నిర్వహించే సదస్సుకు రైతులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

‘లంబాడీల మధ్య చిచ్చుపెట్టేందుకు కుట్ర’

నల్లగొండ టౌన్ : లంబాడీల మధ్య చిచ్చుపెట్టేందుకు బీజేపీ ఎంపీ సోయం బాబూరావు కుట్ర చేస్తున్నారని బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌నాయక్ ఆరోపించారు. ఆదివారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా ఎస్టీలుగా ఉన్న లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని బాబూరావు వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్‌నాయక్, హేమనాయక్, నాగార్జున నాయక్, హనుమంతునాయక్ పాల్గొన్నారు.

బీజీఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న నేతి విద్యాసాగర్

నకిరేకల్ : బీజీఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ అన్నారు. నకిరేకల్‌లో ఎంపీపీ బచ్చుపల్లి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు అధ్యక్షతన జరిగిన బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సకినాల రవి, నర్సింహాపురం సర్పంచ్ మాలె పవన్‌రెడ్డి, పాలెం ఉప సర్పంచ్ ఫక్కీరు మల్లారెడ్డి, నాయకులు చింతల శ్రీను, అరూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

చెత్త తొలగింపు

కట్టంగూర్ : గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెతో మండల కేంద్రంలోని వీధుల్లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో కట్టంగూర్ పంచాయతీ అధికారి ఆదివారం రోజువారీ కూలీలతో సర్వీసు రోడ్డు వెంబడి ఉన్న చెత్తాచెదారం తొలగించారు. పంచాయతీ అధికారి స్వయంగా ట్రాక్టర్ నడిపి చెత్తను డంప్ చేశాడు.